# ఒక వృత్తాంతమును చదవడమెలా

## (How to Read a Narrative)

### పాఠము

మనం ఒకే మారు బైబిల్ రచనలను లేదా వృత్తాంతమును మూడు స్థాయిల్లో చదువుతాం. దేవుడు తాను సృష్టించక ముందు ఆయన మనస్సులో ఏమి వుందో అదే మనం **హెచ్చు స్థాయిలో** చదివే సారాంశమైయున్నది. మనం బైబిలు రచనలను లేదా వృత్తాంతములను చదువుతుండగా విశ్వాసంతో కూడిన లేఖనాలు మన మనస్సులో తప్పక ఉండాలి. దేవుని ప్రాముఖ్య చర్యలు -అంటే మానవాళి సృష్టి కొరకైన దేవుని ఉద్దేశాన్ని గూర్చిన అవగాహన అనేది మనము చదివే రెండో స్థాయిని గ్రహించడానికి చాలా అవసరము.

| | | |
|---|---|---|
| ఈ జ్ఞానము మరుగై యుండెను. జగదుత్పత్తికి ముందుగానే దీనినిదేవుడు మన మహిమ నిమిత్తము నియమించెను. 1కొరింథీ. 2:7. ముందుగా నిర్ణయించెను ఎఫెసీ. 1:5. | మనము తన యెదుట పరిశుద్ధులమును నిర్దోషులమునై యుండవలెనని జగత్తుపునాది వేయబడక మునుపే ప్రేమచేత ఆయనక్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను. ఎఫెసీ. 1:4-6. | నిత్యజీవమునుగూర్చిన నిరీక్షణతో కూడిన భక్తికి ఆధారమగు సత్య విషయమైన అనుభవ జ్ఞానమును,... ఆ నిత్యజీవమును అబద్ధమాడనేరని దేవుడుఅనాది కాలమందే వాగ్దానము చేసెను |
| లోకము పుట్టక మునుపు నీ యొద్ద నాకు (యేసు) ఏ మహిమ యుండెనో. యోహాను 17: 24. | ఆయన జగత్తు పునాది వేయబడక మునుపే నియమింప బడెనుగాని తన్ను మృతు లలో నుండి లేపి తనకు మహిమ నిచ్చిన దేవుని యెడల తన ద్వారా విశ్వాసులైన మీ నిమిత్తము, కడవరి కాల ములయందు ఆయన | దేవుడెవరిని ముందు ఎరిగెనో, వారు తన కుమారునితోసారూప్యము గలవారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను. రోమా 8:29.. తీతు 1:1,2. |
| అనాది కాలము నుండి యేసు దేవుని యొద్ద యుండెను 1 యోహా 1:2 సమస్తమును ఆయన మూలముగా కలిగెను. కలిగియున్నదేదియుఆయన లేకుండ కలుగ లేదు. యోహాను 1:2,3 | అనాది కాలముననే దేవుని సంకల్పము మరియు కృప యేసు క్రీస్తునందు అను గ్రహింపబడెను. 2 తిమోతి 1:9 | దేవత్వము యొక్క సర్వ పరిపూర్ణత శరీరముగా క్రీస్తునందు నివసించుచున్నది. కొలొస్స. 2:9 |

ఒక బైబిలు వృత్తాంతమును గాని కథను గాని చదవడానికి ఉన్న రెండో స్థాయి కథలో దేవుడు చేస్తున్న చారిత్రాత్మక మరియు ఆత్మీయ చర్యపై ఆధారపడిఉంటుంది. ఉదాహరణకు, జెకర్యాకు దూత ప్రత్యక్షమైనప్పుడు నాలుగు వందల సంవత్సరాల పాటు బైబిలులో దేవుని చర్య ఏదీ నమోదుకాలేదు (లూకా 1:5 నుండి). ఈ ప్రాము ఖ్యమైన చర్యలో దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తు కొరకు ముందుగా ప్రకటించే వ్యక్తిని సిద్ధపరుస్తున్నాడు. పిల్లలు లేని ఈ దంపతులు చేసిన ప్రార్థనలకు జవాబు నివ్వడం కోసం ఈ దేవుని చర్య చేయబడలేదు. సృష్టిలో గల దేవుని ఉద్దేశం వైపుగా పరలోకాన్ని మరియు భూమిని కదిలించేలా ఈ చర్య చేయబడింది.

మనం ఈ వృత్తాంతమును హెచ్చుస్థాయి సందర్భంలో చదవనంత వరకు ఎలీసబెతు గర్భధారణ యొక్క పూర్తి అర్థాన్ని మనం గ్రహించలేము. దేవుడు ఈ దంపతులను సిద్ధపరుస్తున్నాడు గనుక జెకర్యా మరియు ఎలీసబెతుల కోసం ఆయన బాప్తిస్మమిచ్చు యోహానును పంపించగలిగాడు, కాని కేవలం వారి కోసం మాత్రమే కాదు. “అతడు ప్రభువు దృష్టికి గొప్పవాడై.. అతడు పుట్టినందున అనేకులు సంతోషింతు రనెను.” లూకా 1:14,15. లూకా మరియు అపొస్తలుల కార్యముల వృత్తాంతములలో దేవుడు చేసిన ప్రాముఖ్యమైన చర్యలు మన కోసం వ్రాయబడ్డాయి. “అనేకులైన కుమారులను మహిమకు తెచ్చు” ఉద్దేశాన్ని వ్యక్తపరచటానికి ఈ చర్యలన్నీ చేయబడ్డాయి (హెబ్రీ. 2:10).

ప్రజలెప్పుడైతే తమ బైబిలు అధ్యయనమునందు సాహిత్యాన్ని చదవడానికి ప్రాథమిక సూత్రాలను అన్వయించరో, అప్పుడు అది అబద్ధ బోధకులకు ద్వారాన్ని తెరుస్తుంది (2 తిమోతి 2:15). విరోధియైన సాతాను, ప్రతిరోజు పనిచేసే అబద్ధ మత బోధకుల బృందాన్ని కలిగియున్నాడు. చాలా వరకు లోకంలో పోరాటం కలిగేలా వారు విత్తానాన్ని విత్తుతారు. నాలుగు సువార్తలలో ఉన్న దేవుని ప్రాముఖ్యమైన చర్యలను మనం పరిశీలిద్దాం. అందుచేత అపొస్తలుల కార్యములలో యేసు చర్యలను మరియు బోధలను అర్థం చేసికొనగలము.

అయితే, ఒక చారిత్రాత్మక బైబిలు వృత్తాంతమును చదవడానికి మూడో స్థాయి లేదా క్రింది స్థాయి ఏమిటంటే, వ్యక్తిగత రచనను లేదా వ్యక్తిగత వృత్తాంతమును చదవడమే. ఈ రెండు రచనలలో అంటే లూకా సువార్తలోను మరియు అపొస్తలుల కార్యములలోను సారాంశమును తెలియజేయడానికి లూకా అనేకమైన వ్యక్తిగత వృత్తాంతమును ఎన్నుకున్నాడు. కొన్ని సందర్భాలలో, యేసు మరిము పరిశుద్ధాత్మ ద్వారా దేవుడు చేస్తూ ఉన్న సంపూర్తి చర్యను ఆవరించటానికి సంక్లిష్టమైన రచనలు అభివృద్ధి చెందుతాయి. మనం చివరిగా ఒకేసారి మూడు స్థాయిల్లో ఒక్కొక్క వ్యక్తిగత వృతాంతమును తప్పక చదవాలి.

లూకా, పరిశుద్ధాత్మ మూలంగా యేసు చేత నడిపించబడుతూ వ్యక్తిగత వృత్తాంతా లను తెలియజేయడాన్ని బట్టి లూకా సువార్త మరియు అపొస్తలుల కార్యముల నిర్మాణాలు అభివృద్ధి చెందాయి. ఒక్కొక్క పత్రికను వ్రాయడానికి గల అతని ఉద్దేశంలోని భావాన్ని సంపూర్తి చేసే క్రమంలో అతడు ఈ వృత్తాంతాలను తెలియ జెప్పటానికి జాగ్రత్తగా ఎన్నుకున్నాడు. బైబిలు సాహిత్యమంతటిలోను మనం నిర్మాణం కొరకు మరియు సారాంశము కొరకు చూస్తాము. సారాంశమంతయు మూడు విభాగాల లోనికి చెందుతుంది: వేదాంతము-నైతికత-సాధకము.

* రచనలన్నిటికీ మూడు ప్రాథమిక భాగాలుంటాయి:

1. పాత్రధారులు: కథానాయకుడు-విరోధి-సహచరులు ( కథలో ఉండే ఇతర ముఖ్య పాత్రలు).
2. ఇతివృత్తం (ఏం జరుగుతుంది - అంశం).
3. ఇతివృత్త ముగింపు.

పైన చెప్పిన సంగతులు లేనట్లయితే ఒక కథ, కథగా ఉండదు. లూకా తన సువార్తలో పాత్రలను ఎలా పరిచయం చేసాడో దయచేసి గమనించండి. మూడవ అధ్యాయం పద్దెనిమిదవ వచనం వరకు అతడు "మంచి వ్యక్తులను" పరిచయం చేసాడు. ఆ తర్వాత మనకు మొట్టమొదట పరిచయం కాబడిన చెడ్డ వ్యక్తి, చతుర్థాధిపతి యైన హేరోదు (లూకా 3:19). అతడు చెడ్డవాడైయుండి బాప్తిస్మమిచ్చు యోహానును బంధించడాన్నిబట్టి అతడు తన చెడ్డతనాన్ని ఋజువు చేసుకున్నాడు. అయినప్పటికి, సాతానే అసలైన విరోధి. "సాతాను" అంటే విరోధి అని అర్థం. నాలుగవ అధ్యాయంలో వ్యక్తిగత వృత్తాంతమునందు సాతానుతో పాటు లూకా ముఖ్య కథానాయకుడైన యేసుక్రీస్తును కూడా చూపిస్తున్నాడు. ఇతర పాత్రధారులు, సహచరులు కథానాయకు నితో పాటు గాని లేదా విరోధితోపాటు గాని పరిచయం చేయబడి గుర్తించబడతారు. "నా పక్షమున ఉండనివాడు నాకు విరోధి; నాతో సమకూర్చనివాడు చెదరగొట్టువాడు." లూకా 11:23 అని యేసు చెప్పినప్పుడు ఆయన రెండు పక్షములను వేరు చేసే గీతను గీసాడు.

ప్రస్తుత కాలమందున్న ప్రజలకు భావాన్ని మరియు నడిపింపును ఇచ్చేలా చారిత్రాత్మక కథలు ఉద్దేశించబడ్డాయి. ఈ విషయంలో బైబిలు వృత్తాంతములకు ఏ విధమైన వ్యత్యాసము లేదు; అయినా సరే, బైబిలు వృత్తాంతములలో ఉన్న గొప్ప వ్యత్యాసం ఏమిటంటే అవి పరిశుద్ధాత్మ చేత ప్రేరేపించబడ్డాయి.

మానవ చరిత్ర అనేది ఎవరు వ్రాస్తున్నారో వారి ప్రకారంగా భిన్నమైనదైఉంటుంది -అంటే రచయిత ఏ వైపున నిలబడతాడో దాని ప్రకారంగా ఉంటుంది. వివిధ తరాల కొరకు చరిత్ర తరచూ తిరిగివ్రాయబడుతూ ఉంటుంది. పరిస్థితి ఎలా ఉందో, మంచిగా ఉందో మరియు చెడ్డగా ఉందో, బావుందో లేక అందవికారంగా ఉందో బైబిలు చారిత్రాత్మక వృత్తాంతాలు బయల్పరుస్తాయి. దేవుని చరిత్ర మరియు ఆయన ప్రజలతో నడుచుకున్న తీరు ఎన్నడూ మారలేదు. బైబిలు గ్రంథములోని చాలా వృత్తాంతములు పరిష్కరించబడాల్సిన ఒక విధమైన పోరాటాన్ని లేదా ఒత్తిడిని ఉద్దేశిస్తాయి. అదే ఇతివృత్తం, ఇతివృత్తం ఎలా ముగించబడిందో అనేదే కథలోని చివరి ఘట్టం. క్రైస్తవులైన మనం మన ప్రభువైన యేసుకు మన ఆధ్యాత్మికతను ఇవ్వడానికి సంతోషంగా కోరుకున్నాం.

"ఇశ్రాయేలు ఇంటి వారై నశించిన గొఱ్ఱెల"ను బాగుచేయడమే లూకా సువార్తలో ఉన్న దేవుని ప్రత్యేకమైన ఇతివృత్తం (మత్తయి 15:24). రాజ్యాన్ని ప్రకటించుట చేత ఈ విషయాన్ని సరిచేయడానికి ఆయన తన కుమారుడ్ని పంపించాడు. ఆయన "ఇతివృత్త ముగింపు"కు కీలకమైనది ఏమిటంటే ఇశ్రాయేలీయులకు సువార్తీకరణ చేయడమే. అదే సమయంలో యేసు తన యాజకత్వం కొరకు మరియు రాజరికం కొరకు సిద్ధపడుతున్నాడు.

అపొస్తలుల కార్యములలో దేవుని ఇతివృత్తం ఏమిటంటే దేవునిరాజ్య వర్త మానంతో లోకాన్ని సువార్తీకరణ చేయడమే (అపొ. కార్య. 1:8). ఇతి వృత్తాన్ని సరిచేసి ముగించటానికి యేసుకు సర్వాధికారము ఇయ్యబడినది. విరోధియైన సాతాను, "గర్జించుసింహమువలె ఎవరిని మ్రింగుదునా అని వెదుకుచు తిరుగుచున్నాడు." 1 పేతురు 5:8. నశించిన ప్రజలకు సువార్తీకరణ చేయడమే లూకా సువార్త మరియు అపొస్తలుల కార్యములలో ఉన్న ఇతి వృత్తం. లూకా 15:1-32 చూడండి. యేసుక్రీస్తు యొక్క సువార్తీకరణ కార్యక్రమం లేకుండా ఇతి వృత్తం ముగించబడలేదు మరియు ముగించబడదు. ఆయన కట్టిన మరియు కట్టుచున్న సంఘాల ద్వారా నేడు అది ఇంకా ముందుకు కొనసాగుతూ ఉంది.

* ఒక వృత్తాంతమును చదవడమెలా అనే దానిని గూర్చిన మరింత సమాచారం కొరకు ఫీ మరియు స్టౌట్ వ్రాసిన "హౌటు రీడ్ ది బైబిల్ ఫర్ ఆల్ ఇట్స్‌వర్త్" అనే పుస్తకాన్ని చూడండి.

## చర్చ కొరకు ప్రశ్నలు

1. దేవుని వాక్యాన్ని వినడం వలన విశ్వాసం కలుగుతుంది (రోమా 10:17). ఇది ప్రతి ఒక్క క్రైస్తవుని గూర్చి నిజమైయుండగా, మన బైబిలునందున్న ఒక వృత్తాంత మును చదవడం నేర్చుకోవడమనేది ఎందుకని ప్రాముఖ్యమైనది?
2. బైబిలు కథను చదవడానికి ఉన్న రెండో స్థాయి ఏమిటి?
3. చరిత్రలో ఉన్న దేవుని ప్రాముఖ్యమైన చర్యలను గూర్చి చదువుతున్నప్పుడు చదివే మొదటి స్థాయిని మనస్సులో కలిగియుండాల్సిన ప్రాముఖ్యత ఏమిటి?
4. దేవుడు లోకాన్ని మరియు మానవాళిని సృష్టించక ముందు ఆయన మనస్సులో ఏముందో దానిని గూర్చి ఒక చిన్న పారాగ్రాఫ్ వ్రాయండి?
5. కొలొస్స. 2:9లో ఉన్న "దేవత్వము" అనే మాట ఎవరికి సంబంధించింది?
6. దేవాలయములో జెకర్యాకు దూత కనిపించక ముందు, మానవుల భవిష్యత్తును ఒక ప్రాముఖ్యమైన చర్యను దేవుడు చేసి సుమారు ఎన్ని సంవత్సరాలు గడిచి ఉంటుంది?
7. జెకర్యా మరియు ఎలీసబెతులతో దేవుడెందుకని తన ప్రాముఖ్యమైన చర్యను చేసాడు?
8. తమ బైబిలు అధ్యయనమునకు బైబిలు వ్యాఖ్యాన సూత్రాలను అన్వయించని ప్రజలను సాతాను ఎలా వాడుకుంటాడు?
9. వ్యక్తిగత వృత్తాంతము అంటే ఏమిటి?
10. లూకా సువార్త మరియు అపొస్తలుల కార్యములను వృద్ధి పర్చటానికి లూకా వాడిన వ్యక్తిగత వృత్తాంతములను అతడెలా పొందియున్నాడు?
11. బైబిలు సారాంశమంతా క్రైస్తవుల కోసమేనని కనుగొనబడు మూడు విభాగాలను పేర్కొనండి.
12. సాతాను వాడి పేరుకు తగ్గట్టుగా ఎలా జీవిస్తున్నాడు?
13. బైబిలు చరిత్రను తెలియజేసే విధానానికి మరియు లౌకిక చరిత్రను తెలియజేసే విధానానికి ఏ భావంలో వ్యత్యాసం ఉన్నది?
14. అపొస్తలుల కార్యములలో దేవుని ప్రత్యేకమైన ఇతివృత్తం ఏమిటి?
15. అపొస్తలుల కార్యములలో ఉన్న దేవుని ఇతివృత్తమునకు లూకాలోని తన ఇతివృత్తమునకు తేడా ఎలా ఉంది?